www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 23 డిసెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



రైతుల అభివృద్ధి కోసం బ్యాంకులు

ప్రజాశక్తి-పొదలకూరు: రైతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక మంచి పథకాలను అందిస్తుందని గూడూరు ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ శరత్ బాబు(క్రెడిట్ ,ఆగ్రి) పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్‌బిఐ బ్యాంకులో జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకొని అన్నదాతలతో బ్యాంక్ అందిస్తున్న పలు రకాల పథకాలు,సబ్సిడీ సద్వినియోగం పై పొదలకూరు బ్యాంక్ మేనేజర్ పి.ఎస్. రాజుతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్ బాబు, పి.ఎస్ రాజు మాట్లాడుతూ గ్రామీణ రైతులు కేవలం క్రాప్ లోన్ మాత్రమే తీసుకుంటున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి ద్వారా చిన్న, సన్నకారు రైతులు, గ్రామీణ మహిళలు, వ్యవసాయ కార్మికులు ప్రయోజనం పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ నరసింహ స్వామి, బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్లు చిరంజీవి, రవితేజ, వంశీ, రైతులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

'ఆనం' అంతర్యమేమిటో..!

- నెల రోజులుగా పార్టీకి దూరం
- నోరుమెదపని టిడిపి నేతలు
- బాబుతో భేటీ తర్వాత నిర్ణయం

సీనియర్ రాజకీయనేత, మాజీ మంత్రి, ప్రస్తుత వెంకటగిరి ఎంఎల్‌ఎ, వైసిపి బహిష్కరణ నేత ఆనం రామ నారాయణరెడ్డి వ్యవ హార శైలి రాజకీయ వర్గాల్లో అనుమానాలు కలిగిస్తుంది. ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిపై సంచలనం వ్యాఖ్యలు చేసి, టిడిపిలో లోకేష్ పాదయాత్ర సమయంలో కీలకంగా వ్యవహరించిన ఆయన నెల రోజుల నుంచి టిడిపి కార్య కమాలకు దూరంగా ఉంటు న్నారు. అప్పట్లో హడావుడి చేసిన ఆనం ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో అం తుప ట్టడం లేదు. అందుకు అనేక కార ణాలు చూపు తున్నారు. టిడిపి నేతలు సైతం ఈ విషయ ంలో నోరు మెదపడం లేదు. ఆనం మౌనం వెనుక అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితులు నెలకొ న్నాయి. ఆయన కుటుంబ సభ్యులు మాత్రం పార్టీ కార్యక్ర మాలు పాల్గొం టున్నారు. మంగళ వారం వరకు చంద్రబాబు నాయుడు బిజీబిజీగా ఉండగా, ఆయనతో నేటి తరువాత ఏం జరుగు తుందో చూడాలి..

ఎంఎల్‌ఎ ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సీనియర్ రాజకీయ కుటుంబం, నెల్లూరు, ఆత్మకూరు, రాపూరు, వెంకట గిరి ప్రాంతాల్లో తమకు ఒటూ ప్రత్యేక గ్రూపు కలిగిన నాయకులు ఆనం రామనారా యణరెడ్డి ప్రస్తుత రాజకీయ భవి ష్యత్తుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజకీయాలను ముందుగా అవగాహన చేసుకోవడం అందుకు అనుగుణంగా వ్యవహరించడం వారికి పరిపాటి. టిడిపి, కాంగ్రెస్, వైసిపి, మళ్లీ టిడిపి ఇలా సాగు తోంది. గత ఎన్నికల సమయంలో ఆయన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో వెళ్లా రు. ఆత్మకూరుకు అవకాశం లేకపోవ డంతో వెంకటగిరి టికెట్ కేటాయించిన విషయం తెలిసిందే. కొత్త నియోజకవర్గం అయినప్పటికీ విజయం సాధించారు. గెలిచిన ప్పటి నుంచి వైసిపి, జగన మోహన రెడ్డి విధానాలపై ఆయన సం తృప్తిగా లేరు. నేరుగా మాట్లాడక పోయినా తన అను చరులు, ముఖ్యుల వద్ద ఆయన ప్రస్తావిం చేవారు. నెల్లూరు నగరంలో అనిల్‌కుమార్ యాదవ్, శ్రీధర్‌రెడ్డితో విబేధాలు ఆయనకు కొంత మనస్థాపం కలిగించాయని తెలుస్తోంది. వైసిపి పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని గ్రహించిన ఆయన ముందుగా ఆపార్టీని వీడారు. ఇటీవల ముందుగానే టిడిపి నేత చంద్రబాబు నాయుడుతో కలిసి రాజకీయ భవిష్యత్తు గురించి మాట్లాడారు. పార్టీలో చేరాలని లోకేష్‌బాబు పాదయాత్ర తరువాత మాట్లాడదామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఆనం రామనారాయణరెడ్డితో పాటు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైసిపిని వీడారు. టిడిపి వైపు మొగ్గుచూపిన విష యం తెలిసిందే. ఆ సమయంలోనే ఆత్మకూరు టికెట్ విషయంలో ఆయనకు హామీ ఇచ్చినట్లు తెలిసి ంది. లోకేష్ పాదయాత్ర జిల్లాలో ప్రవేశించిన సమయంలో ఆత్మ కూరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా వ్యాపితంగా పాదయాత్రలో పాల్గొన్నారు. జిల్లా పార్టీ కార్యాల యానికి రావడం, నేతలతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంతో టిడిపికి జిల్లా వ్యాపితంగా మంచి జోష్ వచ్చింది. ఇతర నేతలంతా ఉత్సాహంగా పార్టీతో ఉండగా, ఆనం మాత్రం కొద్ది రోజులుగా మౌనంగా ఉన్నారు.

'ఆనం' ఎందుకు మౌనం..!

సీనియర్ నేత, వెంకటగిరి ఎంఎ ల్‌ఎ ఆనం రామనారా యణరెడ్డి నెల రోజుల నుంచి పార్టీ కార్యాక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఆత్మకూరు నుంచి పోటీచేయాలని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లు తెలిసింది. ఆయనతోపాటు ఆయన కుమార్తెకు టికెట్ ఇవ్వాలని అడిగినట్లు ప్రచారం సాగుతోంది మరోవైపు ఆత్మకూరు కాకుండా నెల్లూరు పార్లమెంట్, ఇతర నియోజకవర్గాల పేర్లు ప్రస్తావనకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఓటరు జాబిత అందజేసి, వెరిఫికేషన్ చేయాలని పార్టీ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకు ఆ జాబితాను పక్కన పడేశారని తెలుస్తోంది. ఆత్మకూరు నుంచి పోటీచేయాల్సిన వ్యక్తి ఎందుకు ఇలా చేస్తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయి. జిల్లాలో సీనియర్ నేతగా ఉన్న ఆయన టిడిపి అధికారంలోకి వచ్చాక మంత్రి పదవి ఆశిస్తున్నట్లు తెలుస్తో ంది. జిల్లా నుంచి పోటీచేస్తే ఇక్కడ మాజీ మంత్రి పి.నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిలు మంత్రి పదవి రేసులో ఉంటారు. అదే పక్క జిల్లా నుంచి అయితే తనకు అనుకూలంగా ఉంటుందని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. తన సిట్టింగ్ సీటు వెంకటగిరి టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. అక్కడ వైసిపి అభ్యర్థి రామ్‌కుమార్‌రెడ్డి, ఇతర ఎవరైనా తనకు అనుకూలంగా ఉంటుందని, పార్టీ గెలిస్తే మంత్రి పదవి రేసులో ఉంటారని ప్రచారం సాగుతోంది. ఆ ఉద్దేశంతోనే ఆత్మకూరు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడుతో మాట్లాడిన తరువాత రంగం లోకి దిగుతారని ఆయన అనుచరులు అంటున్నారు. ఇటీవల ఆయనకు అనారోగ్య కారణంగా విశాఖపట్నం కూడా వెళ్లలేదని తెలిసింది. చంద్రబాబునాయుడు మంగళవారం వరకు బిజీబిజీగా ఉన్నందున ఆయన మాట్లాడిన తరువాత ఎక్కడ నుంచి అనే నిర్ణయం ప్రకటిస్తారని సమాచారం. టిడిపి నుంచి పోటీ చేయడం గ్యారెంటీ అయినప్పటికీ నియోజకవర్గ విషయంలో ఆసక్తి నెలకొంది. ఏం జరుగుతుందో చూడాలి.

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం

సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్
ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు

విద్యాశాఖలో సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులందరినీ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఎపి సర్వ శిక్షా అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరానికి విచ్చేసిన మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం అందజేస్తున్న నిధులతో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు పనిచేస్తుందని, ఆ ప్రాజెక్టులో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనాలు పెంపుదల చేయాలంటే కేంద్రం తీసుకొనే నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొనడం హాస్యంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు అక్కడ అధికారంలో ఉన్న ప్రభుత్వమే అందజేస్తుందన్నారు.ఎపి ప్రభుత్వం మాత్రమే తన మొండి వాదన వినిపిస్తుందన్నారు. ఇది దుర్మార్గమైన చర్యలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పక్షాన ఉందని ఓ పక్క చెబుతూ కేంద్రం వీరికి కేయించిన నిధులను తన సంక్షేమ పథకాలు అమలు చేసేందుకో , మరో దానికో వాడుకుందన్నారు. సర్వ శిక్షా అభియాన్ కాంట్రాక్టు , అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెలో ఉపాధ్యాయ సంఘాలు సైతం పాల్గొని తమ సంఘీభావం తెలియజేస్తాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి ప్రసాద్, అల్లాడి గోపాల్, సిఆర్‌ఎంటి రామారావు, ఎంఐఎస్ పిచ్చిరెడ్డి , డిటిఇఇ బాలకృష్ణ, జెసిసి నాగేశ్వరరావు, సిఆర్‌ఎంటిలు, పిటిఐలు తదితరులు పాల్గొన్నారు

అంగన్‌వాడీల నిరసన హోరు

పరిష్కారం లభించే వరకు సమ్మె కొనసాగింపు

మానవహారం చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలో, పాదయాత్రలు చేసే సమయంలో అంగన్‌వాడీలు కోరకుండానే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తామని, కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తామంటూ చేసిన హామీని అమలు చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరవదిక సమ్మె శుక్రవారం 11వ రోజుకు చేరుకుంది. అందులో భాగంగా నెల్లూరు నగరంలోని ఆర్‌టిసి బస్టాండ్ సమీపంలో నగర పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలందరూ మానవహారం చేపట్టి ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను వైసిపి ప్రభుత్వం పరిష్కరించేటంత వరకు తాము చేస్తున్న సమ్మెను ఉపసంహరించుకొనే ప్రసక్తే లేదన్నారు. 11 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రాకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిగిన నేపథ్యంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించేందుకు మూడు నెలల సమయం కావాలని అడగటం నవ్వుపుట్టిస్తుందన్నారు. ఎందుకంటే నాలుగున్నర ఏళ్ల సమయంలో ఆలోచన చేయని వారు మూడు నెలల్లో ఆలోచన చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం హాస్యంగా ఉందన్నారు. అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇస్తామని, గ్రాట్యూటీ కల్పిస్తామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని స్పష్టమైన హామీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మానవహారం ముగిసిన అనంతరం నగరంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకున్న అంగన్‌వాడీలు నిరవదిక సమ్మె శిబిరంలో బైటాయించి రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు .జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్, రూరల్ నాయకులు కొండా ప్రసాద్, కిన్నెర కుమార్, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, సిఐటియు నగర కమిటీ నాయకులు జి.శ్రీనివాసులు, యువజన సంఘం నాయకులు ఎం.వి.రమణ, బి.పి నరసింహ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్, పలు అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ"

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ,ఎపిసిఎన్‌ఎఫ్ సబ్ సివిజన్ కలిసి మండలంలోని వెంకటాద్రి పాలెం గ్రామంలో కెవికె సీనియర్ శాస్త్రవేత్త , హెడ్ డాక్టర్ జి. ప్రసాద్ బాబు, వెలుగు ఎపిఎం శ్రీనివాసులు, ఎపిసిఎన్‌ఎఫ్ నెల్లూరు జిల్లా మాస్టర్ ట్రైనర్ సునీత ఆధ్వర్యంలో రైతులకు, రైతు మహిళలకు ప్రకతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించడం జరిగింది. డాక్టర్ జి ప్రసాద్ బాబు మాట్లాడుతూ కూరగాయలు, పండ్ల తోటలలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులైన లోతు దుక్కులు, పచ్చి రొట్ట పైర్ల పెంపకం, తదితర వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డి.ఎం.ఎం.టి.ఎస్.లు మాధవ, రాజా, ఎల్ 1లు రమేష్, ధనలక్ష్మి, ఎల్ 2లు రేవతి, అరుణ, సురేష్, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.

టిఆర్‌ఆర్‌లో మాట్లాడుతున్న అద్యాపకులు

టిఆర్‌ఆర్‌లో జాతీయ గణిత దినోత్సవం

ప్రజాశక్తి-కందుకూరు: టిఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీ రామానుజన్ జన్మదినమైన డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని ఈ కార్యక్రమ నిర్వాహకులు గణిత అధ్యాపకులు కారాని శ్రీనివాసులు తెలియజేశారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్ర పద్ధతులను అవగాహన చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో తమ అభిప్రాయాలను తెలియజేశారు.కార్యక్రమంలో డాక్టర్ పి. రాజగోపాల్, డాక్టర్ జోనా ఫిలిప్, డాక్టర్ ఎన్ వి శ్రీహరి, ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్స్‌ఫర్డ్‌లో

ప్రజాశక్తి-కందుకూరు: గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని పామూరు రోడ్‌లో గల బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్లో శుక్రవారం జాతీయ గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనం గురించి విద్యార్థులకు చక్కగా వివరించి వారికి తగు సూచనలు, సలహాలిచ్చారు. విద్యా సంస్థల డైరెక్టర్ జి.బాల భాస్కర రావు మాట్లాడుతూ వేగం, ఖచ్చితత్వం గణితానికి రెండు కళ్ళు లాంటివి అని గణిత శాస్త్రం గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు చక్కగా వివరించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, కాలేజీ డైరెక్టర్ బి.నరేంద్రబాబు, పాఠశాల డీన్ రామారావు , ప్రిన్సిపల్స్ మల్లికార్జున, నజీర్, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రీలో

ప్రజాశక్తి-కందుకూరు: శ్రీ గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ కాలేజీలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణ రావు, డైరెక్టర్ భరద్వాజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.గీతా శ్రీనివాసరావు, క్యాంపస్ డీన్స్ షేక్ నాయబ్ రసూల్, పాతూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సిహెచ్ రామకష్ణ రావు మాట్లాడారు.

ప్రజాశక్తి-పొదలకూరు: స్థానిక అమరావతి పాఠశాలలో గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కరెస్పాండంట్ సతీమణి కె.మంజుల రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి,విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాల ప్రదర్శనను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులకు సన్మానం చేసి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదలకూరులో

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలో సౌత్ ఆములూరు మండల ప్రజాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, చెన్నపల్లిపాలెం హైస్కూల్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు కార్మిక శాఖ సహాయ కమిషనర్ షేక్ గౌస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత దినోత్సవం నాడే తన పుట్టిన రోజు కూడా రావడం అది ప్రభుత్వ పాఠశాల పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సం తోషంగా ఉందన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థినని గుర్తు చేసుకున్నా రు. కార్యక్రమంలో హెచ్.ఎం సాయి ప్రసాద్, పాఠ శాల కమిటీ చైర్మన్ ఆర్. స్వాతి, ఉపాధ్యాయులు ఎం.మురళి, కె.వసంత లక్ష్మీ, బి.కష్ణ వేణి, గణిత ఉపాధ్యాయులు, మోహన్, రమణ ప్రసాద్, ఉమా సుందరి, ఫణి కుమార్, సులోచన. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యధోరణి

ప్రజాశక్తి-నెల్లూరు: అంగన్‌వాడీ కార్యకర్తలు గడిచిన 10 రోజుల నుంచి తమ న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నిరవదిక సమ్మె చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రమూ పట్టించుకోకుండా నిర్లక్ష్య ధోరణి అవలంభించడం సరికాదని ప్రజాసంఘాలు నినదించాయి. శుక్రవారం నెల్లూరు నగరంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆవాజ్, డివైఎఫ్ఐ, ఎస్‌ఎఫ్ఐ సంఘాలు పత్రికా సమావేశం నిర్వహించాయి. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.వి.రమణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం గతంలో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్రలు చేసే సమయంలో, ఎన్నికల ప్రచార సమయంలో అంగన్‌వాడీలకు చేసిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎస్‌కె రషీద్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు శాంతియుతంగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మాత్రం అందుకు విరుద్ధంగా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలలను పగలగొట్టి భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయడం శోచనీయమన్నారు. ఈ చర్యలను ఆవాజ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి హర్షా ఆవాజ్, డివైఎఫ్ఐ నాయకులు బి.పి నరసింహ, ఎస్‌ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఎంఎల్‌ఎకు ధన్యవాదాలు

ప్రజాశక్తి-కందుకూరు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధరరెడ్డిని శుక్రవారం మర్యాద పూర్వకంగా నాయీబ్రాహ్మణ పెద్దలతో కలిసి తనపై నమ్మకంతో జిల్లా బిసి సెల్ జనరల్ సెక్రటరీగా నియమించినందుకు వల్లూరి కోటేశ్వరరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పదవి బాధ్యతగా భావించి పనిచేస్తే వ్యక్తిత్వాన్ని ఇనుమడింప చేస్తుందని కమ్యూనిటీ కోసం అవసరమైన సేవ చేయాలని చెప్పారు. ఈసందర్భంగా కోటేశ్వరరావు మహీధర్ రెడ్డికి పూలబోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ సంఘీయులు గోనుగుంట వేణు, కరేటి సుబ్బారావు పాల్గొన్నారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

8 మంది చిన్నారులకు రెడ్‌క్రాస్ సాయం

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రాణాంతకమైన తలసేమియా వ్యాధితో బాధపడుతున్న 8 మంది చిన్నారులకు అత్యంత వ్యయ ప్రయాసలతో, అతి ఖరీదైన బోన్ మ్యారో ట్రాన్సప్లాంటేషన్ ద్వారా మరో జన్మను రెడ్‌క్రాస్ ప్రసాదించిందని రెడ్‌క్రాస్ చైర్మన్ , ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని రెడ్‌క్రాస్ సేవా సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల సేమియా అన్నది జన్యు సంబంధిత ప్రాణాంతకమైన వ్యాధి అన్నారు. గతేడాది రెడ్‌క్రాస్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో అర్హులైన, ఆసక్తి చూపించిన చిన్నారులకు, బెంగళూరు, చెన్నై వంటి మహా నగరాలలో రేలా హాస్పిటల్ , చెన్నయ్ అపోలో హాస్పిటల్, సంకల్ప్ ఫౌండేషన్ వారి హాస్పిటల్, తో మాట్లాడి..దాతలు శ్రేయోభిలాషుల సహకారంతో 6 మంది తల సేమియా చిన్నారులకు సుమారు రెండు కోట్ల రూపాయలు ఖర్చు అయ్యే బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. మరో ఇద్దరు చిన్నారులు శస్త్ర చికిత్స పూర్తి చేసుకుని క్వారంటైన్ లో ఉన్నారు. కార్యక్రమాన్ని మొదటి నుంచి నడిపించిన తలసేమియా కన్వీనర్ డాక్టర్ సీత,కో కన్వీనర్ శ్రీమతి షేక్ పర్వీన్, అడ్వైసర్ డాక్టర్ హరిత మేనేజింగ్ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో దామిశెట్టి సుధీర్ నాయుడు శ్రీ సురేష్ కుమార్, దాసరి రాజేంద్ర ప్రసాద్, మలిరెడ్డి కోటా రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, సబ్ కమిటీ సభ్యులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ట్యాబులు పంపిణీ

ప్రజాశక్తి-ఉలవపాడు: మండల కేంద్రంలో ఉలవపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్ తో కూడిన ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి ఎంవి వి ప్రసాద్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కందుకూరు ఉప విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అనంతరం ఎంపీడీఓ ఎల్ చెంచమ్మ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సయ్యద్ పజులు, రమణయ్య, చేవూరి అరుణ, ఉపా ధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలి

ప్రజాశక్తి-గుడ్లూరు: ఆడుదాం ఆంధ్ర పథకంలో భాగంగా క్రీడాస్థలాల్లో క్రీడాకారులకి మౌలిక వసతులు కల్పించాలని కందు కూరు నూతన సబ్ కలెక్టర్ విద్యాధరి అన్నారు. గుడ్లూరు మండలం, బసిరెడ్డి పాలెం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడా స్థలాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. క్రీడా స్థలాలు దగ్గర విద్యుత్తు దీపాలు వెలిగించాలని, తాగునీటి సౌకర్యం కల్పించాలని క్రీడా కారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానిక ఉపాధ్యాయులను ఆదేశించారు.

కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :మండలంలోని పూరేటిపల్లిఎస్‌సి కాలనీ యువతకు రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ నుంచి క్రికెట్ కిట్‌ను అందించడం జరిగింది . ఈ సందర్భం గా ట్రస్ట్ చైర్మన్ ఉన్నం నళిని దేవి మాట్లాడుతూ మెరుగైన సమాజానికి మానసికం గా శారీరికంగా బలమైన యువత చాల అవసరం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కష్ణ, సుధాకర్, ఆంజనేయులు,పొడపాటి నరసింహం, తదితరులు పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న దృశ్యం

మినుము పంట పరిశీలన

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని అనంతసాగరం, వెంకటాద్రిపాలెం గ్రామంలో మినుము పంటలను మండల వ్యవసాయా ధికారి వి.రాము శుక్రవారం పరిశీలిం చారు, వ్యవసాయాధికారి రాము మాట్లాడుతూ మండలం లోని ఓగూరు,పలుకూరు, మహదేవ పురం, కొండికందుకూరు ,కందుకూరు, అనంత సాగరం, కోవూరు గ్రామాలలో సుమారు 375 హెక్టార్లలో మినుము పంటలను సాగు చేశారని, ఇవి సాఖీయ, పూత, పిందె, కాయ దశలలో ఉన్నాయ న్నారు. కార్యక్రమంలో అనంతసాగరం గ్రామ వ్యవసాయ సహా యకులు బి.అభిశక్తి, వ్యవసాయ సహాయకులు కె నాగరాజు , రైతులు పాల్గొన్నారు

పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మికులు
26 నుంచి నిరవధిక సమ్మె

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో మున్సిపల్ కార్మికులకు చేసిన హామీల మేరకు కార్పొరేషన్‌లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న తమను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26 నుంచి నిరవధిక సమ్మె బాట పట్టనున్నట్లు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ పేర్కొంది. శుక్రవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. పెంచల నరసయ్య మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత సిఎం తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, సమాన పనికి సమాన వేతనం ఇస్తామని అసెంబ్లీ సాక్షిగా, పాదయాత్ర సందర్భంగా హామీ చేశారన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి అనేక దఫాలుగా ఈ సమస్యను తీసుకొచ్చినా ఫలితం శూన్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుంది తప్ప ఈ సమస్యపై ఎటువంటి స్పందన లేదన్నారు. మాట తప్పను మడమ తిప్పనని చెప్పేటువంటి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికుల విషయంలో ఎందుకు మాట తప్పుతున్నారని తాము ప్రశ్నిస్తున్నామన్నారు. కరోనా కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడే దాంట్లో కీలక పాత్ర పోషించినటువంటి మున్సిపల్ కార్మికులను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కరోనా సమయంలో అదనంగా తీసుకున్న కార్మికులను ఇప్పటికీ మున్సిపల్ కార్మికులకు గుర్తించకుండా వారి చేత వెట్టిచాకిరి చేయించుకుంటున్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ అలవెన్స్ అందజేయడం లేదని వాపోయారు. ఇప్పటి కైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఈ లోపు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు కూడా మున్సిపల్ కార్మికుల సమ్మెకు సహకరించాలని, గత్యంతరం లేని పరిస్థితుల్లోనే మేము సమ్మె లేక పోతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం వల్లనే గత్యంతరం లేక సమ్మె లేక పోతున్నామన్నారు. కాబట్టి ప్రజానీకం అంతా కూడా అర్థం చేసుకొని మా సమ్మెకు సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు కామాక్షమ్మ, నగర, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు సునీల్, అశోక్, సుజాతమ్మ, దేశ మూర్తి, చెన్నయ్య, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పెంచలన నరసయ్య

తుపాన్ బాధితులకు పరిహారం ఇవ్వకపోతే ఆందోళన..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మిచౌంగ్ తుపాన్ బాధితులకు పరిహారం ఇవ్వకపోతే ఆందోళన చేపడతామని టీడీపీ తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి కొణతం రఘుబాబు వైసీపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని నరుకూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. తుపాన్ సష్టించిన బీభత్సంతో నాలుగు రోజులపాటు తిండి, నిద్ర లేకుండా చీకట్లోనే జీవనం సాగిస్తే, ముంపు పరిహారం ఇవ్వకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 4 వేలు నష్టపరిహారంతో పాటు 20 కేజీ ల బియ్యం, నిత్యవసరాసరుకులు పంపిణీ చేసి బాధితులను ఆదుకోవడం జరిగిందనిచెప్పారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-పొదలకూరు: ప్రతి ఒక్కరూ కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కలిగి దశలోనే దానిని గుర్తిస్తే కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పొదలకూరు సెక్టార్ డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ మోహన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లెప్రసీ, హెచ్ఐవి, అంటువ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీపీఎంఓ మోహన్ రావు మాట్లాడుతూ ఈనెల 27నుంచి జనవరి 12వ తేదీ వరకు కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించే (ఎల్సిడిసి) కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిట్-2 ఎం.ఎల్ హెచ్.పి మణి చందన, ఎఎన్ఎం హైమావతి ,ఆశా కార్యకర్త ప్రభావతి, విజ్ఞాన్ కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్బారావు, అకడమిక్ ఇన్‌ఛార్జి చల్లా.వెంకట కష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తాళ్లూరు మాల్యాద్రి

ఎంపిల సస్పెన్షన్‌తో ప్రజాస్వామ్యం అపహాస్యం

ప్రజాశక్తి-జలదంకి : దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా లోక్‌సభ, రాజ్యసభల్లో 146మంది ఎంపిలను సస్పెండ్ చేసి మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని సిపిఎం సీనియర్ నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, సిపిఐ నాయకులు దమ్ము దర్గాబాబు, సిపిఎం నాయకులు ఎం.ఆంథోని బాబు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సురే చెంచురెడ్డి భవనంలో పత్రికా విలేకరుల సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటుపై దాడిని ప్రజాస్వామ్య ఖూనీ అయిందన్నారు. ఈ ఘటనపై వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు నోరుమెదపటం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న టిడిపి, చట్టసభల్లో మోడీ నిరంకుశ వైఖరిపై మాట్లాడకపోవడాన్ని తీవ్రంగా విమర్శించారు. ప్రజలందరూ బిజెపి చర్యలను వ్యతిరేకించాలని కోరారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఎం, కాంగ్రెస్ నాయకులు

సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-బిట్రగుంట : పార్లమెంట్‌లో ఇండియా కూటమి ఎంపిల సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలో భాగంగా సిపిఎం, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం బోగోలు బజార్ సెంటర్లో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి పల్ల సరసారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియంత పాలనగా వ్యవహరిస్తుందన్నారు. పార్లమెంట్‌లో ఆగంతకుల ప్రవేశాన్ని ప్రశ్నించిన ఎంపిలను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని వ్యాఖ్యానించారు. పార్లమెంట్ చరిత్రలో ఇంతమంది ఎంపిలను సస్పెండ్ చేసిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎల్ సురేష్ బాబు, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌వి జమీర్ మాట్లాడుతూ పార్లమెంట్‌పై దాడి జరిగితే దాడి చేసిన వారికి పాసులు ఇచ్చిన ఎంపిని శిక్షించి, హోంమంత్రి, ప్రధాని అందుకు బాధ్యులుగా వ్యవహరించి ప్రజలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రశ్నించిన ఎంపిలను సస్పెండ్ చేయడం నియంత పోకడ అని, 146 మంది ఎంపిలను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి మచ్చని కాన్నారు. ప్రతిపక్షం లేకుండా చేయడం దుర్మార్గమని, ప్రజలు గమనించాలని వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీని భూస్థాపితం చేస్తారని తెలియజేశారు. ఈ విషయాన్ని గమనించాలని ప్రజాస్వామ్య దేశంలో ఎలాంటివి జరగకూడదన్నారు. కార్యక్రమంలో మండల సిఐటియు ఉపాధ్యక్షుడు ఎస్.కె.అన్వర్ భాషా, సిపిఎం సీనియర్ నాయకులు యానాదయ్య, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆంథోని రాజ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, లాలం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి సైకిల్ బహూకరణ

ప్రజాశక్తి-కావలి : పేద ఇంజనీరింగ్ విద్యార్థికి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో సైకిల్ బహూకరించారు. రెడ్‌క్రాస్ భవనంలో స్థానిక వాయనిరదన ప్రెస్‌వీకి చెందిన గంగిపల్లి వెంకటలోకేష్ కుమార్ అనే ఇంజనీరింగ్ విద్యార్థికి స్థానిక మాజీ కౌన్సిలర్, రెడ్‌క్రాస్ సభ్యులు నందనవనం సీతాలక్ష్మి సైకిల్‌ను సమకూర్చారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ జిల్లా వైస్‌చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు మాట్లాడుతూ నందనవనం సీతాలక్ష్మి స్థానిక పేదల ఇబ్బందులను గమనిస్తూ, అవసరమైన వారికి తన కుటుంబ సభ్యులు, ఇతరుల సహకారంతో సహాయం చేస్తుంటారన్నారు. గతంలో గుంజి రమణమ్మ అనే నిరాధార మహిళకు ఇల్లు కట్టించి, రెడ్‌క్రాస్ అధ్యక్షులు, ఆర్‌డిఒ వి.కె.శీనానాయక్ ద్వారా ప్రారంభించారని, పలువురు దివ్యాంగులకు వాటర్ బెడ్, మూడు చక్రాల సైకిల్, పేద మహిళలకు కుట్టుమిషన్లు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో అందజేశారన్నారు. ఆమె స్ఫూర్తితో రెడ్ క్రాస్ సభ్యులు తమ పరిసరాలలో ఉండే బాధితులను గుర్తించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, మంగళగిరి వేణుగోపాలరావు, హోమ్‌గార్డ్ శ్రావణ్‌కుమార్, బివిఎస్ ప్రసాద్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

'కాకర్ల' ఉచిత వైద్యం

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ సంజీవని రథంతో గ్రామ ప్రజలకు వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 156మందిని వైద్యులు పరీక్షించి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తున్న ఏకైక నాయకులు నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ అని గ్రామస్తులు కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటేశ్వర్లు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు హరీష్ యాదవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు ఎంఎల్‌ఎ రామిరెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి : ముసునూరు హత్య, కొట్లాట ఘటనలో గాయాలై నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను శుక్రవారం సాయంత్రం ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. తదుపరి గాయపడిన బాధితులతో స్వయంగా మాట్లాడారు. అనంతరం ఎంఎల్‌ఎ నారాయణ హాస్పిటల్స్ డాక్టర్లతో బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు. ఆపరేషన్ జరిగిన బాధితుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి ఎటువంటి ప్రాణహాని లేదని కొంత ఆర్థికసాయం అందించి, వారికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని బాధితుల కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఎంఎల్‌ఎ వెంట మండలి కృష్ణారావు, అందే కోటేశ్వర రావు, సుంకే మాల్యాద్రి, తిరుమలశెట్టి మహేష్, పందిటి కామరాజు, కుందుర్తి శ్రీనివాసులు, ఈతముక్కల చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-సీతారామపురం : రాష్ట్రంలోని లక్షలాదిమంది అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న దీక్ష 11వ రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య, కోడె రమణయ్యలు సంఘీభావం తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని లక్షలాదిమంది అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్లపైకొచ్చి దీక్షలు చేయడానికి కారణం ప్రస్తుత ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరిస్తానని హామీనిచ్చి ఇప్పటికీ అమలు చేయక పోవడం వల్ల అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్లపైకి రావాల్సి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రతను కల్పించి, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం రూ.26వేల జీతం చెల్లించి, టిఎ డిఎలను, రిటైర్మెంట్ బెనిఫిట్‌ను రూ.5 లక్షలకు కొనసాగిస్తామని, ఆయాలను అర్హతను బట్టి అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించేలా శాసనసభలో ఎంఎల్‌ఎల ద్వారా పార్లమెంటులో ఎంపిల ద్వారా ప్రత్యేక చట్టం తీసుకొచ్చేలా చేస్తానని హామీనిచ్చారని ఆయన గుర్తు చేశారు. హామీలు ఇచ్చి నాలుగున్నర సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వైసిపి ప్రభుత్వ వైఫల్యం అని దుయ్యబట్టారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ఉద్యోగులు జీతాలు పెంచాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతియుతంగా వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దీక్షలు చేస్తుంటే ప్రభుత్వ అధికారులు వారి సిబ్బందితో అంగన్‌వాడీ భవనాల తాళాలు పగులుగొట్టి రికార్డులు మార్చడం, సెంటర్లను నడిపించడం ఇతర ఆహార ధాన్యాలను వాడుకోవడం వాటిని వారి ఆధీనంలోకి తీసుకోవడం వలన అంగన్‌వాడీ కార్యకర్తలు, భవనాలకు భద్రత లేదన్నారు. శాంతియుతంగా దీక్షలు చేస్తున్న అంగన్‌వాడీ కర్యకర్తలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని ఆయన కోరారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై కేసులు పెట్టినా, భవనాల తాళాలు పగలగొట్టినా సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం మరింత ఉధృతం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క అంగన్‌వాడీ కార్యకర్త ఆయాకు అన్యాయం జరిగినా ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. కాబట్టి శాంతియుతంగా జరుగుతున్న అంగన్‌వాడీ సమ్మెకు నాయకులతో చర్చలు జరిపి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టాబులు పంపిణీ వంటి మంచి కార్యక్రమాలకు సిఐటియు ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని అయితే మీరే హామీలను ఇచ్చి వాటిని పాటించుకోకపోవడం సిగ్గుచేటని వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, శిశు సంక్షేమ శాఖ అధికారులు మంత్రులు అంగన్‌వాడీ కార్యకర్తలు నాయకులతో చర్చలు జరిపి సఫలీకృతం అయ్యేలా చర్యలు తీసుకొని అంగన్‌వాడీ కార్యకర్తలకు అండగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఆదిలక్ష్మి, మమత, ఝాన్సీ రాణి, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు తమ డిమాండ్‌ల సాధన కోసం మానవహారంగా ఏర్పడి ట్రాఫిక్‌ను స్థంభింప చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో అనంతసాగరం సిఐటియు మండల కార్యదర్శి షేక్ అన్వర్‌బాషా పాల్గొని మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో తెలంగాణా అంగన్‌వాడీల కంటే రూ.1000 కంటే ఎక్కువ వేతనం ఇస్తానని హామీ ఇచ్చారని, కానీ ఆయన మాట తప్పారని విమర్శించారు. పక్క రాష్ట్రంలో రూ.13 500లు నుండి కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రూ.18వేలు వేతనం ఇచ్చేందుకు హామీనిచ్చిందన్నారు. ఎపిలో అంగన్‌వాడీలకు రూ.11500లు జీతం ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జీతాలు తప్ప అన్ని సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అంగన్‌వాడీలు ప్రభుత్వ ఉద్యోగులుగా లేరని సంక్షేమ పథకాలైన అమ్మఒడి, విద్యాదీవెన వంటివి అందడం లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం రూ.26వేల కనీస వేతనం, గ్రాట్యూటీ, పదవీ విరమణ తర్వాత రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే సరుకులు నాశిరకంగా ఉన్నాయని, నాణ్యత కలిగిన వాటిని ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలిండర్లను ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్‌వాడీలు సమ్మె నోటీసులు ఇచ్చి సమ్మెలో పాల్గొనగా సచివాలయ సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగుల గొట్టడంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, సీనియర్ నాయకులు సూర్యనారాయణ అనంతసాగరం ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, లక్ష్మీ, వసుంధర, నూర్జహాన్, భాగ్యమ్మ, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

మర్రిపాడులో అంగన్‌వాడీల మానవహారం

ఇందుకూరుపేటలో అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్ల 11వ రోజు సమ్మెలో భాగంగా శుక్రవారం వినూత్న నిరసన చేపట్టారు. ముందుగా మండల కార్యాలయం వద్ద రోడ్డుపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లను నెరవేర్చాలని జగన్ మోహన్ రెడ్డికి పొర్లు దండాలు పెట్టారు. అంగన్‌వాడీలు పోలేరమ్మ అమ్మవారు పూనినట్టు వినూత్న నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ జిల్లా సిఐటియు కార్యదర్శి గోగుల శీనయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను తీర్చలేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రస్థాయికి తీసుకెళ్తామన్నారు. అంగన్‌వాడీలు తలుచుకుంటే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనెఫిట్ వంటి వాటిని ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారుబోయిన రాజా, సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె ఛాన్‌బాషా, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు తిక్కవర ప్రభాకర్ రెడ్డి, దయసాగర్, నక్క నరసింహ, కోనేటి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి వరికుంటపాడు : స్థానిక మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట 11వ రోజు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ లీడర్ షేక్ రజియా ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు శుక్రవారం రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధనకు ఎన్ని రోజులైనా సరే సమ్మె కొనసాగిస్తామని సిఎం జగన్మోహన్ రెడ్డి పట్టిన పట్టు విడవకుండా అంగన్‌వాడీ వాళ్లపై కక్ష సాధింపు చర్య వ్యవహరిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా తమ బాధను, గోడును విని తెలంగాణలో ఇచ్చినంత రూ.18వేలు అయినా ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరికుంటపాడులో...

ఆత్మకూరులో రాస్తారోకో..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగుతుందని, అంగన్‌వాడీలు అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రాధమ్మ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట 11 రోజుల నుండి నిరవధిక సమ్మె అంగన్‌వాడీ కార్యకర్తలు హెల్పర్స్ నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఇవాళ ఈ సమ్మెకు సిఐటియు, సిపిఎం, ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా నెల్లూరుపాలెం జాతీయ రహదారి వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు, సిపిఎం నేతలు బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 11రోజుల నుండి అంగన్‌వాడీ కార్యకర్తలు నిరవధిక సమ్మె నిర్వహిస్తూ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించుకున్నారు. అయితే జగనన్న పుట్టినరోజు అయిన కనీస వేతనం పెంచతాడేమోనని తాము ఆశించినా, శుభవార్త మాత్రం రాలేదన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం న్యాయమైన తమ డిమాండ్లను పరిష్కరించాలని, పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌలురైతు సంఘం ఉపాధ్యక్షులు గంటా లక్ష్మీపతి, సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిఐటియు గౌరవాధ్యక్షులు, సిపిఎం పట్టణ కార్యదర్శి, కొప్పులు డేవిడ్‌రాజు, ఆవాజ్ మండల కార్యదర్శి పి.యాస్దాని, వాగాల శ్రీహరి, అంగన్‌వాడీ సెక్టార్ లీడర్లు పాల్గొన్నారు.

భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-అనంతసాగరం : నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు శుక్రవారం భిక్షాటన చేసి రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగల పుల్లయ్య మద్దతు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం పూర్తిగా మద్దతు ప్రకటిస్తుందన్నారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అనంతసాగరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు నూర్జహాన్, సునీత మాట్లాడుతూ గత 10రోజులు నుండి తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వంలో కనీసం స్పందన లేకపోవడం దుర్మార్గమన్నారు. కనీస వేతనాలు గ్రాట్యూటీ వంటి సమస్యలపై చర్చించకుండా కేవలం ఉపయోగంలో లేని సమస్యలపై చర్చించామని చెప్పడం దారుణమన్నారు. ప్రభుత్వం ఇచ్చే కనీస వేతనం చాలడం లేదని తాము భిక్షాటన ద్వారానే రాష్ట్ర ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్ బాషా, అనంతసాగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుబ్బమ్మ, భాగ్యమ్మ, సల్మా, సునీత, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పొదలకూరులో..

ప్రజాశక్తి-పొదలకూరు : రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీల సమ్మె లో భాగంగా 11వ రోజు వెంకటాచలం ఐసిడిఎస్ ఆఫీసు ఎదుట వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు మండలాలకు సంబంధించిన సుమారు 400 మంది అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె 11వ రోజు అయినప్పటికీ సిబ్బందిలో ఉత్సాహం ఏమాత్రమూ తగ్గలేదు. సమస్యలు పరిష్కరించేంతవరకు ఈ సమ్మె కొనసాగిస్తామని చెప్పారు. అనంతరం అంగన్వాడీలు ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రం పరిసరాలలో భిక్షాటన చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు పి.స్వర్ణలత, సిహెచ్ ఉమా, కామాక్షి, సంపూర్ణ, పద్మ, బి పుష్పవేణి. మోక్ష లక్ష్మి, ఇందిర సమ్మెకు నాయకత్వం వహించారు. ప్రజా సంఘాల నుంచి సిహెచ్ ఆదిశేషయ్య, ఓడూరు వెంకట కష్ణయ్య, దేవదానం పాల్గొన్నారు.

ప్రజాశక్తి- వెంకటాచలం : అంగన్వాడీల సమ్మె 11వ రోజు వెంకటాచలం ఐసిడిఎస్ ఆఫీసు ఎదుట వెంకటాచలం, మనుబోలు, పొదలకూరు మండలాలకు సంబంధించిన సుమారు అంగన్వాడీ ఆ టీచర్లు,హెల్పర్లు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మె 11వ రోజు అయినప్పటికీ సిబ్బందిలో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. అంగన్‌వాడీలు, నాయకులు పాల్గొన్నారు.

కందుకూరులో మానవహారం

ప్రజాశక్తి-కందుకూరు : అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని రెండో రోజు రిలే నిరాహార దీక్షలతోపాటు రాస్తారోకో కందుకూరులో శుక్రవారం జరిగింది. రిలే నిరాహార దీక్షలో 30 మంది అంగన్వాడీలు కూర్చున్నారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గడ్డం విజయ్ పాల్ సంఘీభావం తెలియజేస్తూ అంగన్వాడీలు చేస్తున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఈ పోరాటానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. అనంతరం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వద్ద రాస్తారోకో జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్ ఏ గౌస్ మాట్లాడారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకులు రామతున్నిసా, రాజేశ్వరి, సరస్వతి, ప్రభావతి, అనురాధ, మస్తానమ్మ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ఉలవపాడులో...

ప్రజాశక్తి-ఉలవపాడు : ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీ ఆందోళన 11వ రోజుకు చేరింది. మంత్రి ఉషశ్రీ, ప్రతాపరెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ, ఉలవపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు ఉలవపాడు, గుడ్లూరు లింగసముద్రం మండల అధ్యక్షులు వాకాలతారెడ్డి,ఎస్ కే పద్మజ, బీమార్తమ్మ, సెక్టార్ లీడర్లు పద్రె తిరుపతమ్మ డి. రమాదేవి,యం. పద్మ, అంగన్వాడి నేతలు, కుమారి, ఎస్ కే అమీరున్నిసా కే శైలజ బి వరలక్ష్మి, సుష్మ ,కె శ్రీదేవి, కత్తి బుజ్జమ్మ, శ్రీదేవి, పాల్గొన్నారు.

కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్ : అంగన్‌వాడీ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయం నుండి అంగన్‌వాడీలు ప్రదర్శనగా బయల్దేరి ఉదయగిరి రోడ్డు కూడలిలో మానవహారం చేపట్టారు. ఈ మానవహారంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఈ రమాదేవి, వజ్రమ్మ, కామేశ్వరీ సిఐటియు నాయకులు కర్ర పోలయ్య మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 11రోజుల నుండి నిరవధికంగా పోరాటం చేస్తుంటే ముఖ్యమంత్రి స్పందించలేదన్నారు. అక్కచెల్లెమ్మల పాలన అని చెప్పి ఇప్పుడు అక్కాచెల్లెమ్మలకు న్యాయం చేయకుండా భీష్మించుకొని ఉన్నాడని విమర్శించారు. ఆయన పుట్టిన రోజు నాడు కేకులు కట్ చేసుకుని సంబరాలు జరుపుకుంటే తాము కొంగు పట్టుకొని భిక్షాటన చేసి వీధులెక్కి పోరాటాలు చేస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వ్యకాసం నాయకులు టి.మాల్యాద్రి, ఉలవపాడు మండల సిఐటియు నాయకురాలు సిహెచ్ ఇందిరమ్మ, వై.కృష్ణమోహన్, జి మధుసూదన్ రావు, అంగన్‌వాడీ నాయకులు కె.సుభాషిని, కళావతి, సౌజన్య, సుకన్య, పెంచలమ్మ, హిమబిందు, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు జనసేన మద్దతు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : అంగన్‌వాడీ అక్క చెల్లెళ్ల విధులకు హాజరు కాకపోతే తాళాలు సచివాలయం సిబ్బంది చేత పగలగొట్టి పనులు చేయిస్తున్న జగన్...సమ్మె చేస్తున్న మున్సిపల్ కార్మికులు కాలువలు కూడా మీరు క్లీన్ చేయాల్సింది ఉందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడి కార్యకర్తలకు మద్దతుగా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జిల్లా ఉపాధ్యక్షుడు బద్దెపూడి శుక్రవారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది రోజులుగా న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ కార్యకర్తలు నిరసనలు తెలుపుతుంటే నిమ్మకు నీరెత్తినట్లుందన్నారు. న్యాయమైన కోరికలు తీర్చేందుకు అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రయత్నిస్తారని తెలిపారు. సిఐటియు నాయకులు,అంగన్వాడీ కార్యకర్తలతో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జిల్లా ఉపాధ్యక్షులు సుదీర్ బద్దిపూడి,కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,వర్షన్,హేమచంద్ర యాదవ్, కేశవ్,కార్తీక్,వర తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై కత్తితో దాడి

- ఒకరు మృతి - నలుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలిలోని ముసునూరులో శుక్రవారం జరిగిన కత్తి దాడిలో ఒకరు మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల మేరకు.. ముసునూరు గ్రామంలో నివాసముంటున్న పుల్ల సుబ్బారెడ్డి అనే వ్యక్తి చిల్లర దుకాణం నడుపుకుంటూ పట్టణంలోని పలువురు దగ్గర చీటీలు వేస్తుంటాడు. మొదట్లోనే చీటీలు పాడే వారూ అదేవిధంగా కొంతమంది దగ్గర లక్షల్లో వడ్డీకి తీసుకుంటూ ఉంటాడు. సూరిశెట్టి సురేష్ అనే వ్యక్తి దగ్గర పుల్ల సుబ్బారెడ్డి తన ఇంటి పత్రాలు పెట్టి లక్షల్లో అమౌంట్ తీసుకున్నాడు. ఆ గడువు సమయం అయిపోయిన తర్వాత సూరిశెట్టి సురేష్ అనే వ్యక్తి తాకట్టు పెట్టిన ఇంటిని స్వాధీన పరచుకొని ఆ ఇంట్లో కాపురం ఉంటున్నాడు. ఈ విషయమై సుబ్బారెడ్డికి సురేష్‌కి మధ్య గతంలో వివాదం జరిగింది. ఇది మనసులో పెట్టుకున్న సుబ్బారెడ్డి అతన్ని అంతమొందించాలని అనుకున్నాడు. తన స్నేహితుడైన చలంచర్ల విజయ్‌కుమార్ రెడ్డితో కలిసి ముసునూరులో నివాసముంటున్న సురేష్ ఇంటికి వెళ్లారు. ఈ విషయమై ఇద్దరి మధ్య వాదోపవాదాలు జరిగాయి. దాంతో తన వెంట తెచ్చుకున్న కత్తితో దారుణంగా గాయపరిచారు. ఇంట్లో ఉన్న నాగిశెట్టి శ్రీనివాసులు (49), నాగిశెట్టి పవన్ (23), సుష్మ (27), మామిడాల సుబ్బారావు (60), వీరిపైన కూడా విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచాడు. గాయాలైన వారిని స్థానిక కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. సూరిశెట్టి సురేష్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న రూరల్ సిఐ రాజేష్, ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఎం.శివకల్పన

పకడ్బందీగా కుష్టువ్యాధి సర్వే చేపట్టాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

27వ తేదీ నుండి జనవరి 12వ తేదీ వరకు ఇంటింటి కుష్టువ్యాధి గుర్తింపు సర్వేను పకడ్బందీగా వేగవంతం చేయాలని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివకల్పన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిహెచ్‌సి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఎల్.సి.డి.సి సర్వేపై ఎ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు 27వ తేదీ నుంచి జనవరి 12వ తేదీ వరకు ఇంటింటి కుష్టువ్యాధి గుర్తింపు సర్వేపై గండిపాలెం వైద్యాధికారిని డాక్టర్ ఎం.శివ కల్పన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా కార్యకర్త వలంటీర్ ఒక టీముగా ఏర్పాటు చేసుకొని ప్రతి గృహాన్ని సందర్శించి మహిళా పురుషులు శరీరంపై ఎటువంటి మచ్చలు ఉన్ననూ ఆశా కార్యకర్తలు గుర్తించి, వారిని పరీక్ష నిమిత్తం పి.హెచ్.సి, గండిపాలెంకు తీసుకువచ్చి వైద్యం అందించాలన్నారు. మండల వారీగా 25బృందాలు ఏర్పాటు చేసి 12మంది పర్యవేక్షక సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఆశాలు ఇంటింటికి తిరిగి గుర్తించిన అనుమానిత కుష్టువ్యాధి వివరాలను రిపోర్టు రూపంలో మూడు గంటలలోపు పి.హెచ్.సి.కి అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో డి.పి.ఎం.ఒ, ఎస్.నాగరాజు, సి.హెచ్.ఒ శివకుమారి, ఆరోగ్య విద్యాధికారి కలసపాటి. వెంకటసుబ్బయ్య, ఎ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

నా క్లయింట్ **కొల్లా ప్రవీణ్ కుమార్,** S/o **రామారావు** కు చెందిన బోగోలు గ్రామ సర్వే నెం. **232-2/B-1** లోని **41.** 3/4 అంకణాలు, లేదా **334** చదరపు అడుగుల స్థలానికి సంబంధించిన **1143/1973** నెం. గల **ఒరిజినల్ లింకుడాక్యుమెంట్, తే14-12-2023.** దిన. బోగోలు లో జెరాక్స్ షాపుకు పోయి వస్తుండగా పోయినది. దొరికిన వారు మాకు చేర్చగలరు.

ఇట్లు,
కలికి శ్రీనివాసులు రెడ్డి
అడ్వకేట్, కావలి. సెల్: **9440505255**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 14 / 2022

Union Bank of India, Erstwhile Andhra Bank, A.K.Nagar Branch, Nellore, rep.by its **Branch Manager** - Plaintiff

Vs

M/s. Vanaja Provision Stores, Rep. by its Prop: **Billu Vanaja** - Defendant

Notice to Defendant

M/s. Vanaja Provision Stores, Rep. by its Prop: **Billu Vanaja,** W/o **B. Subba Rao,** residing at 26-7-1009, Mahathma Gandhi Nagar, Chandra Mouli Nagar, A.K. Nagar, Nellore - 524 005.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే23-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

In the Court of the III Addl. District Judge : Nellore
A.S.No. 16 / 2022

1. **Pachipulusu Nageswara Rao**
2. **Pachipulusu Mahalaksmamma**

- Appellants

Vs

Pachipulusu Rosaiah and 8 others - Respondents

Notice

To,
R1. Pachipulusu Rosaiah, S/o Late **Pachipulusu Ramaiah,** residing at Kavali, SPSR Nellore District.
R3. G.L.Narasimham, S/o Late **Kotaiah,** residing at Sai pet, Kondapuram Mandal, SPSR Nellore District.
R5. Ganta Venkateswarlu, S/o Late **Kotaiah,** residing at Sai pet, Kondapuram Mandal, SPSR Nellore District.

పై నెంబరున అప్పిలెంట్స్ తే04-10-2012 దిన కావలి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు ఓ.ఎస్.నెం.13/2007 అను దావాలో ఇచ్చిన తీర్పుమీద పై తెలిపిన కోర్టులో మీపై అప్పీలు దాఖలు చేసియున్నారు. సదరు అప్పీలులో మీకు నోటీసు నిమిత్తం **తే03-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.ఎస్.నటరాజన్
పి.ఝాన్సీ
అప్పిలెంట్స్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 1366 / 2021

State Bank of India, Padmavathi Centre Branch, Nellore, rep.by its **Manager** - Plaintiff

Vs

Shaik Chinna Mastan - Defendant

Notice to Defendant

Shaik Chinna Mastan, S/o **Sk. Chand Basha,** residing at 26-3-833, 6th Lane, Jyothi Nagar, Vedayapalem, A.K.Nagar, Nellore.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే22-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

జి.వి.ఎల్. నాగమణి, బి.ఎ., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

పలుచోట్ల జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

మర్రిపాడులో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని చుంచులూరు ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల గణిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థినులు వేసిన గణిత సంబంధమైన ముగ్గులు చూపరులను ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని నేడు జాతీయ గణిత దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వెంకట రమణయ్య, మురళీకృష్ణ, ఇతర ఉపాధ్యాయులు అశోక్, పెంచలరావు, చైతన్య, శివశంకరయ్య, సయీమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో పలు పాఠశాలల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ-1 బాలకృష్ణారెడ్డి ఉప్పలపాడు, సోమశిల హైస్కూళ్లలో విద్యార్థులకు గణిత సమ్మిళిత రంగుల పోటీలను నిర్వహించి, వివిధ నమూనాలను తరగతి గదులలో ప్రదర్శించారు. విద్యార్థులకు గణితంలో క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, రమణయ్య, గణిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రమీల, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం జెడ్పి హైస్కూల్లో హెడ్మాస్టర్ బుజ్జయ్య మ్యాథ్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులకు గణితంకు సంబంధించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల కేంద్రమైన ఎఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ రమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే దొరసానిరెడ్డిలు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలను పంచిపెట్టారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరిలో ఆదర్శ పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎ.శ్రీను మాట్లాడుతూ నిజజీవితంలో గణితం ఎంతో ముఖ్యమైందని విద్యార్థులు గణితంను కష్టం అనుకోకుండా సులభ పద్ధతిలో నేర్చుకుంటే జీవితంలో ఎంతో స్థాయికి వెలుతామని తెలియజేశారు. ఈ వేడుకలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : విశ్రాంత ప్రధానోపాధ్యాయిని బి వి రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, ఎంవిఎస్.ప్రసాద్ రావు ఆధ్వర్యంలో గణిత శాస్త్రజ్ఞులు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, కావలి మున్సిపల్ పాఠశాల, పాతూరులో శ్రీనివాస రామానూజన్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామ్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు ఈశ్వరమ్మ, సుబ్బారావు, మస్తాన్‌వలీ, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి ఖాదర్ బాషా, గంగయ్య, బాలిరెడ్డి, సుబ్రహ్మణ్యం, తదితరులు హాజరయ్యారు.

ప్రజాశక్తి-కావలి : నేటితరం విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ మార్గదర్శకుడని డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుధీర్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో భారతదేశ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుధీర్‌నాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన కృషికి గానూ ఆయన స్మారక తపాల బిళ్లను భారత ప్రభుత్వం విడుదల చేశారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన విశేష కృషిని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి జి.రవేంద్రబాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల వెంకటేశ్వరపురంలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఈ ధనరాజ్, వివి రమణయ్యఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని ఆంధ్రకేసరి మున్సిపల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గణిత ప్రదర్శనలు క్విజ్ పోటీలు గణితంతో గమ్మత్తులు ప్రత్యేకంగా విక్రం సారాభాయ్ కమ్యూనిటీ సైన్స్ సెంటర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ద్వారా అందించబడిన 90 గణిత ప్రక్రియలకు సంబంధించిన ఎగ్జిబిషన్ విద్యార్థులను ఆకట్టుకుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవహరించిన మండల విద్యాశాఖ అధికారులు బి.గోవిందయ్య, సిహెచ్.వెంకటసుబ్బయ్య నిత్యజీవితంలో నిద్ర లేచింది మొదలు రాత్రి నిద్ర పోయేంత వరకు గణితం మానవజీవితంతో ఎలా పెనవేసు కుపోయిందో సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాఠశాల సిబ్బంది గణిత ఉపాధ్యాయులు గత వారం రోజులుగా మీలో ఎవరు రామానుజన్ అంటూ విద్యార్థి నైపుణ్యాలను ప్రోత్సహించడంతో గణిత ప్రక్రియలకు సంబంధించి చిన చక్కటి వర్కింగ్ మోడల్స్ 45 వరకు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం మొత్తం రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త జె వెంకటరమేష్ సమన్వయంతో నిర్వహించారు. మొత్తం 500 మంది విద్యార్థులు 45మంది ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. సీర్స్ ఎం.వి.ఎస్.ప్రసాద్ ప్రత్యేకంగా గణితంపై ఉన్న ఆసక్తితో పిల్లలకు బహుమతులు అందించారు.

కావలిలోని ఆంధ్రకేసరి పాఠశాలలో..

ఓవెల్ మోడరన్ పాఠశాలలో..

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్లోని ఓవెల్ మోడరన్ పాఠశాలలో శుక్రవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దానికి సంబంధించి 16వ తేదీ నుంచి 21వ తేదీ వరకు పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులకు వి మ్యాథ్స్ (ఫ్రెండ్స్ టెస్ట్, క్విజ్, సింపోజియం, రీజనింగ్, లాజికల్ థింకింగ్, డైలీ లైఫ్ అప్లికేషన్, రోల్ ఆఫ్ మ్యాథ మ్యాటిక్స్ఇన్ డైలీ లైఫ్ వంటివి నిర్వహించారు. అంతేకాక లాజికల్ మ్యాథ్స్, స్పీడ్ మ్యాథ్స్ ఎలా చేయాన్న వాటిపై సాధన చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓవెల్ పాఠశాల చైర్మన్ ఆర్.వేణు, జి.ఎం.మహదేవ్, డి.జి.ఎం.శ్రీనివాసులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్ యు.రమణయ్య నాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ 20వ శతబ్దానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావుల్లో ఒకరని తెలిపారు. ఆయన 10 సంవత్సరాల వయ్యులోనే గణితంపై ప్రతిభను కనపరిచారన్నారు. రామానుజన్ గురించి అనేక విషయాలు వివరించారు. ఇటువంటి కార్యమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఉన్న ప్రతిభను గుర్తించడానికి దోహదపడుతుందని తెలిపారు. ప్రైమరీ ఇన్‌ఛార్జి ఎం.రమాదేవి, హైస్కూల్ ఇన్‌ఛార్జి ప్రసాద్ రెడ్డి, ఎ.జి.ఎం.సునీల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-క్రాప్ బుకింగ్ పరిశీలన

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని వేంపాడు గ్రామంలో ఈ క్రాప్ బుకింగ్ ప్రక్రియను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో పంటలు సాగు చేయుచున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేయించుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా కోసం పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి బ్యాంకులలో పంట రుణాలు పొందుటకు ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో నష్టపోయిన పంటలకు ప్రభుత్వం అందించే సహాయం పొందడానికి అర్హత కలిగి ఉంటారని తెలిపారు. సిసిఆర్‌సి కార్డులు కలిగి పంటలు సాగు చేస్తున్న కౌలు రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి 30వ తేదీ వరకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కార్యక్రమంలో వేంపాడు అగ్రికల్చర్ అసిస్టెంట్ వెన్నెల, రైతులు పాల్గొన్నారు.

24న ఎంపిసి విద్యార్థులకు పరీక్ష

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని సీనియర్ ఇంటర్మీడియట్‌లో ఎంపిసి చదువుతున్న విద్యార్థులకు రెడ్డి సంక్షేమ సంఘం ఆదివారం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు ఎంఎస్ఆర్ డిగ్రీ కళాశాల, శ్రీ సాయి డిగ్రీ కళాశాల, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాలలో మోడల్ ఈఏపెసెట్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు సంఘం నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. ఫోన్ 9390844319 ద్వారా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకొనని వారు ఎగ్జామ్ రోజు అరగంట ముందుగా శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో హాజరు కావచ్చని రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కెవి కృష్ణారెడ్డి, ఎగ్జామ్ కోఆర్డినేటర్ బి ప్రభాకర్ రెడ్డి, ఎగ్జామ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. పూర్తి సమాచారం కోసం 9390844319 నెంబర్‌కు కాల్ చేయాలని కోరారు.

ఆహార పొట్లాలు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ముంగమూరు ఆదరణ కేంద్రంలో ఉంటున్న నిర్భాగ్యులై ఆదరణ కోల్పోయిన వారికి శుక్రవారం మీకోసం స్వచ్ఛంద సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్, రాయపాటి వారి ఆధ్వర్యంలో బిర్యానీ ప్యాకెట్లను బుక్స్ స్టేషనరీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుబాయ్‌లోని ప్రముఖ వ్యాపార వేత్త కండే వెంకటేశ్వర్లు యాదవ్‌కి నైజీరియా దేశం విశిష్ట అవార్డు అయిన హానరీ చీఫ్ అవార్డును ఇచ్చిన శుభసందర్భంగా చికెన్ బిర్యాని, విద్యార్థులకు బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని చేయడానికి అవకాశం ఇచ్చిన ముంగమూరు ఆదరణ సంస్థ ఫౌండర్ డాక్టర్ సింహాద్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో వై.దాసు, ఎం.నరేష్, పి.మార్టిన్, కే.ఏసురత్నం, ఎం.మల్లికార్జున్, జి.కిషోర్, జి.దివాకర్, సంస్థ అధ్యక్షులు శ్రీనివాసులు ఆవులమంద, టైం టు హెల్ప్ అధ్యక్షులు నందిపాటి రమేష్, గుడ్ మాన్ ట్రస్ట్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

చీరలు, దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి : సోమశిల ప్రాజెక్ట్ మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కండ్లగుంట మధుబాబు నాయుడు కుమారుడు అవినాష్ చౌదరి, ప్రవల్లిక కుమార్తె "ఆద్యా చౌదరి" మొదటి పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం కావలి వికలాంగుల కాలనీలో సుమారు 50మంది వికలాంగులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మధుబాబు నాయుడు మాట్లాడుతూ ఎక్కడోపెద్ద హోటల్స్‌లో పుట్టినరోజులు జరుపు కోవడంకంటే, ఇలా పేదవికలాంగుల కాలనీలో జరుపు కోవడం ఎంతో సంతోషం, సంతృప్తి అని అన్నారు. దివ్యాంగుల నాయకుడు మండవ వెంకటరావు మాట్లాడుతూ కండ్లగుంట మధుబాబు నాయుడు, బాలకృష్ణ జన్మదినం, ఎన్‌టిఆర్ వర్ధంతి, పిల్లలపుట్టినరోజులు, కరోనా కష్ట కాలాలలో దుప్పట్లు, నిత్యావసర సరుకుల పంపిణీ చేయడంపై ఆనందం వ్యక్తం చేస్తున్నానన్నారు.

కరోనా కేసులపై వదంతులను నమ్మొద్దు..

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్ : నెల్లూరు నగరంలో తొలి కరోనా కేసు నమోదైందంటూ సోషల్ మీడియాలో కథనాలు వైరల్ అయ్యాయి. దీనిపై స్పందించిన నెల్లూరు జిల్లా (డిస్ట్రిక్ మెడికల్ హెల్త్ ఆఫీసర్) డాక్టర్ పెంచలయ్య ఖండించారు.సోషల్ మీడియాలో నెల్లూరు నగరంలో తొలి కరోనా కేసు అంటూ కొన్ని వాట్సప్ గ్రూపులలో వచ్చిన కథనాల పై డాక్టర్ పెంచలయ్య ను వివరణ కోరగా సోషల్ మీడియాలో కరోనా కేసు నమోదు అయిందంటూ వచ్చిన కథనాలన్ని అసత్యాలని అసత్య ప్రచారాలు మానుకోవాలని ఏదైనా సమాచారం ఉంటే దగ్గర్లోని వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. అవగాహన లేకుండా సోషల్ మీడియాలో దుష్ప్రచారాలు చేయవద్దని తెలియజేశారు.

ట్యాబ్‌లు పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని అయ్యవారిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు వైసిపి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు సందర్భంగా రెండవ విడత ట్యాబ్‌ల పంపిణీని జరుపుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ ఓ గొప్ప కార్యక్రమంగా నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలోని పేదరికం సంకెళ్లను తెంచాలని వైసిపి ప్రభుత్వం పని చేస్తుందని పోటీ ప్రపంచంలో పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. సుమారు రూ.620 కోట్లతో బైజూస్ ఫుల్‌లోడెడ్ కంటెంట్ ఉన్న 4.34 లక్షల ట్యాబ్‌లను 9424 పాఠశాలలలోని 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. అందువల్ల 8వ తరగతి చదువుతున్న ప్రతి పేద విద్యార్థికి సుమారు రూ.33 వేల లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్‌వలీ, వైసిపి మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్ దుర్గాప్రసాద్ యాదవ్, తదితర ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆలయ ఇఒ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-సంగం

సంగంలోని శ్రీ కామాక్షి దేవి సమేతా సంగమేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం ఆలయ ఇఒ వరప్రసాద్ నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్‌గా పెరుమాళ్ల రవీంద్రబాబుతో పాటు పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ అధికారులు, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డితో పాటు పలువురు వైసిపి నాయకులు, ప్రజలు నూతన కమిటీని పూలమాలలు శాలువాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పెరుమాళ్ల రవీంద్రబాబు మాట్లాడుతూ సంగమేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్‌గా నియమించినందుకు సిఎం జగన్మోహన్ రెడ్డికి, ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్యవైశ్య నాయకులు అనునాల శెట్టి రామారావు, రాంబాబు, గాంధీజన సంఘం సర్పంచ్ చందన్ కుమార్, నరేష్, జహంగీర్, జనార్ధన్ రెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ దాతృత్వం


ఆర్థికసాయం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నిత్య అన్నదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు పురపాలక పట్టణంలో ఇటీవల ఇద్దరు మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరి కుటుంబ సభ్యులకు రూ.10వేలు వంతున రూ.20వేలు నగదును ఆర్థికసాయం అందజేశారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 17వ వార్డులో ఇటీవల మృతి చెందిన తాపీ కార్మికుడు షేక్ ఖాసిం సాహెబ్ కుటుంబ సభ్యులను నిత్యాన్నదాత కంచిపరమేశ్వర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10.వేలు నగదును ఆర్థిక సహాయం అందజేశారు. 20వ వార్డు పరిధిలోని గురునాథం రాజయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నిత్యాన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డి రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధి పొందిన పలువురు కుటుంబ సభ్యులు ఆపద కాలంలో తమకు రూ.10వేలు ఆర్థిక సాయం చేసిన నిత్య అన్నదాత కంచి పరమేశ్వర్ రెడ్డికి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా ఆర్‌పి తాహెరా, ప్రస్తుత సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

7వరోజూ 'ఒక్కడే-ఒంటరిగా'

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్ : 17వ రోజు 37వ డివిజన్, సరస్వతి నగర్ నుంచి శుక్రవారం ప్రారంభమైన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడే - ఒంటరిగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మంచి రోజులు రావాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రజలను శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితేనే అన్ని వర్గాల ప్రజలకు మేలుజరుగుతుందన్నారు.

మారథాన్ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మంగలపూడి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో " ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర యువతని దష్టిలో ఉంచుకుని చేపట్టిన "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమానికి మద్దతుగా 24-12-2023 (ఆదివారం) రోజున ఉదయం 09:00 లకు నెల్లూరు ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర ఉన్న సర్వోదయ కళాశాల ప్రాంగణం నుండి సెంటర్ వద్ద ఉన్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు "మారథాన్ ర్యాలీ " నిర్వహిస్తున్నామని తెలిపారు.

వేరుశనగ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-విడవలూరు

మండలంలోని మెట్ట భూమిలో సాగు చేసే వేరు శనగరైతులకు నోకియా బాల రక్ష సంస్థ శుక్రవారం ఒక రోజు పాటు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం వెంకట నారాయణ పురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలను తీర గ్రామంలో రైతులకు పంటల యాజమాన్యం పద్ధతులు మెలుకువలు గురించి నోకియా సంస్థ సిబ్బంది ద్వారా తెలపడం పట్ల రామచంద్రపురం సర్పంచ్ కరిపింగారి శ్రీనివాసులు అభినందనలు తెలిపారు. వేరుశెనగలో అధిక దిగుబడులు అంశాలను వివరించడ ము ద్వారా ఆర్థికంగా ఎదిగేందుకు దోహద పడగలమని నోకియా సంస్థ టెక్నీషియన్‌లు తెలిపారు. కార్యక్రమంలో రైతులు రమణయ్య, స్థానిక రైతులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

11వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల జిల్లాలో మిచౌంగ్ తుపాన్ సంభవించినప్పుడు జిల్లా యంత్రాంగం స్పందించి రైతాంగానికి అండగా నిలవడం పాటు నారు మళు దెబ్బ తిన్న రైతులకు 3,4 రోజుల్లోనే 80 శాతం రాయితీతో సుమారు 11 వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేశామని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇటీవల సంభవించిన మిచౌంగ్ తుపాన్ కారణంగా నష్ట పోయిన రైతులకు 3,4 రోజుల్లోనే 80 శాతం రాయితీతో సుమారు 11 వేల క్వింటాళ్ల విత్తనాలు పంపిణీ చేసి రైతాంగానికి అండగా నిలిచామన్నారు. తుపాన్ వలన వరి నారుమళ్లతో పాటు ఆకు తోటలు, అరటి, అవిస తదితర ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయన్నారు. ఏ రైతు నష్ట పోకుండా నష్ట పోయిన ప్రతి పంటను గుర్తించి సంబంధిత వివరాలను ఆయా సచివాలయాల్లో సోషల్ ఆడిట్ నిమిత్తం ఉంచడం జరిగిదన్నారు. ఏ పంట సీజన్లో నష్ట పోయిన రైతుకు ఆ సీజన్లోనే నష్ట పరిహారంతో పాటు వారికి అవసరమైన విత్తనాలు 80 ఖశాతం రాయితీతో పంపిణీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు నిరంజన్ బాబు రెడ్డి తెలిపారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణపై అవగాహన కల్పించడంతో పాటు వై.ఎస్.ఆర్ యంత్ర సేవా పథకం కింద రైతులకు అవసరమైన ట్రాక్టర్స్, వ్యవసాయ యంత్ర పరికరాలను సబ్సిడీతో అందచేస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ మాట్లాడుతూ, జిల్లాలో క్రమం తప్పకుండ గ్రామ, మండల, జిల్లా స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాలు నిర్వహించుకుంటూ, రైతాంగ సమస్యలను ఈ సమావేశాల్లో చర్చించుకోవడంతో పాటు పంట వేసిన దగ్గర నుండి అమ్ముకునే వరకు ప్రభుత్వ పరంగా రైతాంగానికి అండగా ఉంటుందన్నారు. ఇటీవల జిల్లాలో సంభవించిన మిచౌంగ్ తుపాన్ కారణంగా జరిగిన పంట నష్టం పరిశీలన నిమిత్తం కేంద్ర బందం జిల్లాలో పర్యటించినప్పుడు సంబంధిత శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సమగ్ర వివరాలను అందించడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ సీజన్లో వరి పంట సాగు ఆలస్యమైనందున వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన రకాల విత్తనాలను సాగుకు వినియోగించుకోవాలన్నారు. ఈ సంధర్భంగా నాబార్డు రూపొందించిన జిల్లా కు సంబంధించి పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2024-25 పుస్తకాన్ని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి , జాయింట్ కలెక్టర్ ఆర్ కూర్మ నాథ్ తో కలసి ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, పశు సంవర్ధక శాఖ జెడి మహేశ్వరుడు, జిల్లా సహకార శాఖాధికారి సుధాభారతి, నాబార్డ్ డిడిఎం రవి సింగ్, మార్క్ ఫెడ్ డిఎం పవన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి కూర్మానాథ్

ప్రభుత్వ స్థలాలు గుర్తించండి

ప్రజాశక్తి నెల్లూరు

జిల్లాలో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల మంజూరుకు మండల కేంద్రాల్లో తగు ప్రభుత్వ స్థలాలు గుర్తించాల్సిందిగా తహశీల్దార్లను జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఆదేశించారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ చాంబర్ లో అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల మంజూరుకు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ తొలి సమావేశం నిర్వరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాల మంజూరుకు అవసరమైన స్థలాలను గుర్తిస్తామన్నారు. జనవరి 6 వరకు దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఉన్నందున, తదుపరి ఆయా దరఖాస్తులను పరిశీలించి అర్హతల మేరకు నిర్ణయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ సర్వీస్ కల్గిన వారిని కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను రెవెన్యూ శాఖ పరిశీలిస్తుందని, అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందని తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధి పనుల అజెండా ఆమోదం

- వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం
-రూ.1,27,50,375 పనులకు అంగీకారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న కౌన్సిలర్ తోకల తిరుపతమ్మ

ఆత్మకూరు మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, కమిషనర్ బల్లి నాగేశ్వర రావుల ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ సమావేశం మందిరంలో నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాల కోసం రూ.కోటి 27 లక్షల 50వేల 375 ఖర్చుతో నిర్మించేందుకు చర్చలు జరిపి ఆమోదించారు. దానికి తోడు 15వ ఆర్థికసంఘం మొదటి విడత ట్రైడ్ నిధులతో చేపట్టాల్సిన రూ.27,50224లతో ఐదు పనులు ఆమోదించారు. ఈ సమావేశాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ ముందుగా ప్రారంభించారు. 58 అంశాలను మున్సిపల్ సిబ్బంది రమేష్, ఆర్ఐ రఫీలు చదివి వినిపించారు. రెబల్ కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మినిట్స్ బుక్ కౌన్సిల్ సమావేశంలో పెట్టాలని డిమాండ్ చేస్తూ చైర్ పర్సన్‌తో వాదించారు. నెల్లూరు పాలెం వద్ద ఏర్పాటు చేసిన నెల్లూరు పాలెం వద్ద ఏర్పాటుచేసిన గౌతమ్ రెడ్డి విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన పార్కుకు మున్సిపల్ నిధులు వాడారని వాటి లెక్క ఎక్కడ చెప్పలేదని వాదించారు. దాంతో భాస్కర్ రెడ్డికి 13వ వార్డు కౌన్సిలర్ తోకల తిరుపతమ్మ సమాధానం ఇచ్చారు. వైఎస్ఆర్‌సిపి పార్టీ గుర్తుపై గెలిచి అదే పార్టీ ఎమ్మెల్యేను విమర్శించడం సరికాదని ఆమె అన్నారు. మేకపాటి కుటుంబం విద్య కోసం కోట్లాది రూపాయలు భూములు, భవనాలు ప్రభుత్వానికి అప్పగించారని, సొంత నిధులు వెచ్చించి ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ నిర్మించిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. వారు చేసిన మేలు మర్చిపోలేయి. ఇలా విమర్శించడం సరైనది కాదని ఆమె అన్నారు. ఏడవ వార్డు కౌన్సిలర్ నౌషాద్ బేగం మాట్లాడుతూ ఇటీవల తుఫాన్ నష్టపోయిన వారికి వారం రోజుల్లో బాధితులకు అందించిన విషయంపై వివరించారు. రమాదేవి మాట్లాడుతూ ప్రతిదానిని రాజకీయం చేయడం సరికాదని తుఫాన్ సహాయం బాధితులకు సహాయం అందించారని అందులో ఎలాంటి వివాదాలు చోటు చేసుకోలేదని వివరించారు. కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీతాల గురించి మినిట్స్ బుక్ గురించి లేవనెత్తడం ప్రతిపక్షాల గురించి మరోసారి ప్రస్తావన రావడంతో టిడిపి కౌన్సిలర్లు ఇద్దరు కూడా వాదనకు దిగారు. ఈ క్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ శ్రావణ్ కుమార్ కౌన్సిలర్లు కౌసల్యమ్మ, పి పెంచలయ్యలు అందరూ సర్దుబాటు చేశారు. రానన్ను ఒకటో తేదీ కార్మికులకు రెండు నెలల జీతాన్నిచైర్ పర్సన్ వెంకటరమణమ్మ తెలిపి అజెండాలో పొందుపరిచిన అన్ని పనులను ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ప్రకటించడంతో సమావేశం ముగిసింది.